# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 20 మే, 2025 | పేజీలు : 08


## మద్యం ధరలు పెంపుతో మధ్యతరగతి ప్రజల జేబులకు చిల్లులు




వివరాలు మెయిన్‌లో...

# యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదు

**దేశానికి ఆపదొస్తే అంతు చూసేందుకు సైన్యం రెడీ**

**ఆపరేషన్ సిందూర్‌తో సైనిక సత్తా ప్రపంచానికి తెలిసింది**

**కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్**

**మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావంగా 'తిరంగా ర్యాలీ'**

**భారీగా తరలివచ్చిన ప్రజలు, బిజెపి కార్యకర్తలు**





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** యుద్దానికి విరామమే తప్ప ముగియలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. దేశానికి ఆపదొస్తే టెర్రరిస్టుల అంతు చూసేందుకు సిద్దంగా ఉన్నామని ఉద్ఘాటించారు. ఆపరేషన సింధూర్‌తో మన సైనిక సత్తా యావత్ ప్రపంచానికి తెలిసిందన్నారు. పాకిస్తాన్ ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా ఉగ్రవాద శిబిరాలను మట్టుబెట్టిన ఘనత మన సైనికులదేనని కొనియాడారు. నరేంద్ర మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావంగా దేశవ్యాప్తంగా 'తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి జిల్లా శాఖ ఆద్వర్యంలో సోమవారం సాయంత్రం కరీంనగర్‌లోని గీతాభవన్ చౌరస్తా నుంచి రాంనగర్ చౌరస్తా నుంచి తిరంగా ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు జాతీయ జెండాను చేతబట్టి ఈ ర్యాలీకి తరలివచ్చి ప్రధాని మోడీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పహల్గాంలో అమాయక తరువాయి 4లో

## భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి



**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ముకరంపురలోని భవిత సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఇక్కడ పెయింటింగ్ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పిల్లలను ఆకట్టుకునేలా పెయింటింగ్ పనులు చేపట్టాలన్నారు. సెంటర్ చుట్టూ పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని, పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలోని హుజురాబాద్, చొప్పదండి, మానకొండూర్, తిమ్మాపూర్ భవిత కేంద్రాల్లోనూ ఇదే విధంగా పెయింటింగ్ పనులను చేయించాలన్నారు. భవిత సెంటర్లలోవాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ల ఆధునీకరించే పనులు త్వరగా పూర్తి చేసి జూన్ 1 నుంచి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగ విధ్యార్థులను ఈ కేంద్రాల్లో చేర్పించి వారి మనోవికాస అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, జిసిడివో కృపారాణి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ధాన్యంలో భారీగా కోతలు

**ప్రశ్నిస్తే నాకు నచ్చినంత కట్ చేస్తా... ఎవరికి చెప్తారో చెప్పుకోండి అంటూ సమాధానం**

**ఇది ఏమిటని మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురిచేస్తారు**

**ఏం చేయాలో తెలియక ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు**




**ప్రజాపక్షం/ఇల్లంతకుంట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని తాళ్ళపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైతుల వద్ద కోతలకు పెట్టింది పేరుగా నిలుస్తోంది. ఇదేంటని ప్రశ్నించిన వారిని ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ మిల్లు యాజమాన్యం బెదిరింపులకు గురిచేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టని వడ్లకు 42 కిలోలుగా తూకం వేయాలని చెప్పిన 42.6 కిలోలు తూకం వేసి తీసుకొస్తేనే నేను తీసుకుంటాను అని పలు ఐకేపీ సెంటర్ నిర్వాహకులకు తెలిపినట్లు సమాచారం. అయినప్పటికీ ఒక్క బస్తాకు 42.6 కిలోల తూకం వేసి మిల్లుకు ధాన్యం తరలించిన తర్వాత లారీ రావడం ఆలస్యం అయిందని, ధాన్యంలో తరుగు వచ్చిందని ఒక్కో లారీకి తరువాయి 8లో

## త్వరితగతిన ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**ప్రజాపక్షం/నస్పూర్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన అక్కపురం రాజయ్య సింగాపూర్ గ్రామ శివారులో తనకు చెందిన భూమి సింగరేణి ఓపెన్ కాస్టులో పోయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి తరువాయి 8లో

# జెడ్పి నిధులతో బోరు బావి ఏర్పాటు



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని శుక్రవారం దేవుడు ఆలయ ఆవరణలో జడ్పి నిధులతో ఏర్పాటు చేసిన బోరుబావిని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. సందర్భంగా బోరుబావి నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నల్ల రాజన్న, ఏఎంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు మల్లయ్య, ఆనంద్ గౌడ్, బండారి రమేష్, సురేష్, మహేందర్ తదితరులున్నారు.

# జోరుగా ఇసుక దందా



**ప్రజాపక్షం/మల్లాపూర్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసినప్పటికీ పోలీసు, రెవెన్యూ అధికారుల అలసత్వంతో మండల వ్యాప్తంగా ఇసుక దందా జోరందుకుంది. మండలం లోని సాతారం, వేంపల్లి, వెంకట్రావుపేట, పెద్దవాగు నుంచి, పాతదామ్, రాజుపల్లి, వాల్గొండా గోదావరి నది నుంచి పగలు రాత్రి అనే తేడా లేకుండా వందలాదిగా ట్రాక్టర్లలో ఇసుక అక్రమరవాణా జరుగుతున్న అధికారులు మామూళ్లకు లోబడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయంలో అడపా దడపా పర్మిషన్ తీసుకుని అధికారుల అండదండలతో ఇసుక దందాను కొనసాగిస్తున్న పట్టించుకున్నా నాధుడే కరువయ్యారు. మండ ల స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేయకుండా ఇసుక అక్రమ దందాలు అడ్డుకోవాలని తీర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**ప్రజాపక్షం/శంకరపట్నం** : మండల పరిధిలోని కన్నాపూర్, ధర్మారం గ్రామంలోని వాలి సుగ్రీవ దేవాలయంలో సోమవారం సీతారామ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల వేద మంత్రోచ్చరణాల నడుమ నిర్వహించారు. సీతారామ కల్యాణ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ హాజరయ్యారు. కన్నాపూ ర్‌లో పెద్దమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపనలోపాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధునిక హంగులతో కరీంనగర్ రైల్వే స్టేషన్

ఎసిఎం శివ ప్రసాద్



**ప్రజాపక్షం/కొత్తపల్లి** : ఆధునిక హంగులతో కరీంనగర్ రైల్వేస్టేషన్‌ను ఆధునీకరించినట్లు దక్షిణ మధ్య రైల్వే ఏసిఎం శివ ప్రసాద్ తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి ప్రతి రోజు సుమారు 700 మంది ప్రయాణికులు ప్రయాణిస్తారని చెప్పారు. గూడ్స్, బియ్యం, గ్రానైట్ రవణా ద్వా రా నెలకు రూ.ఆరు కోట్ల ఆదాయం సమకూరుతుందన్నారు. అమృత భారత్ పథకం కింద కరీంనగర్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణానికి రూ.30 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకాన్ని 2023 ఆగస్టు నెలలో ప్రధాని మోడీ పనర్‌నిర్మాణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. అందులో భాగంగా ఆరు బుకింగ్ కౌంటర్లు, పే అండ్ యూజ్ మరుగుదొడ్లు, కాక్టెల్‌పార్క్, రెండులిఫ్టులు, రెండు ఎక్సలేటర్లు, నూతన భవన నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీ, అంతర్గత పనులను చేసినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చా మని పేర్కొన్నారు. తెలంగాణలో కరీంనగర్, వరంగల్, బేగంపేట్ రైల్వే స్టేషన్లు అమృత భారత్ పథకం కింద అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎయిర్ పోర్టు న మూనా తరహాలో తయారు చేశామన్నారు. ఈ నెల 22న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తారని చెప్పారు. వర్క్ ఇంజనీర్ జానకి రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ బిక్షపతి, కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ భానుచందర్, స్టేషన్ మేనేజర్ రవీందర్ తదితరులున్నారు.

# భూమి అక్రమంగా కబ్జా చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/కొత్తపల్లి** : ఇంటి పేరు, తండ్రి పేరు ఒక్కటే కావడంతో తమకు చెందిన భూమిని గ్రామంలోని రాజకీయ నాయకుడు అతని పేరుతో అక్రమంగా మార్చుకుని కబ్జా చేశాడని రేకుర్తి గ్రామానికి చెందిన అస్త పురం సమ్మయ్య సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకా రం రేకుర్తి గ్రామంలోని సర్వే నెంబర్ 126లో1.05ఎకరాల ప్రభుత్వ భూమి, సర్వే నెంబర్ 16లో 14 గుంటల భూమి తన తండ్రి అస్తపురం పోచయ్య తండ్రి రాజయ్య పేరున ఉందని తెలిపారు. తండ్రి మర ణానంతరం అస్తపురం మారుతి తండ్రి పోచయ్య అనే వక్తి అక్ర మ ంగా తమ భూమిని తనపేరిట మార్చు కుని కబ్జా చేశా డని ఆరోపించారు. అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకు ని తమ భూమికి హద్దులు నిర్ణయించి తన పేరిట పట్టా పాసు బుక్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈవిషయంపై అప్పటి కొత్తపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన చిల్లా శ్రీనివాస్ భూమిని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమం గా వారిపేరిట పాస్‌బుక్ ఇప్పించాడన్నారు. దీంతో సంబంధిత వ్యక్తి రెండు చోట్ల రేకుల షెడ్లు నిర్మాణం చేశాడని ఆరోపిం చారు. ఈ విషయమై గ్రామంలో బహి రంగ విచారణ చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. అక్రమం గా పట్టా పాసుబుక్ నమోదు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని భూమికి హద్దులు పెట్టించి తన పేరున పట్టాపాసు బుక్ ఇప్పించాలని కోరారు.

# చెరువులో వద్ద రెండు గ్రామాల మధ్య ఘర్షణ

ఇరువర్గాలను శాంతింపజేసిన పోలీసులు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట** : చెరువులో చేపలు పట్టే అధికారం తమదంటే తమదని మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి ముదిరాజ్‌లకు మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం మల్యాల చింతల చెరువులో రామన్నపల్లి ముదిరాజ్ కులస్తులు చేపలు పట్టే క్రమంలో మల్యాల గ్రామస్తులు అడ్డుకోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల గ్రామ పంచాయతీ నుంచి వాగొడ్డు రామన్నపల్లి వేరే గ్రామ పంచాయతీగా ఏర్పాటు చెందినప్పటి నుంచి చెరువు వివాదం కొనసాగుతుందని ఆయా గ్రామస్తులు తెలిపారు. మల్యాలలో ముదిరాజ్ కులస్తులు లేకపోవడం వాగొడ్డు రామన్నపల్లిలో ముదిరాజ్ కులస్తులు ఉండడంతో చెరువు మా కులస్తులకే చెందుతుందని రామన్నపల్లి గ్రామస్తులు వాదిస్తున్నారు. కోర్టు తీర్పు తమకే అనుకూలంగా ఉందని, చెరువుపై సర్వహక్కులు ముదిరాజ్ కులస్తులకే చెందుతుందని స్పష్టం చేస్తున్నారు. మల్యాల గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని తమకే చెందుతుందని, వేరే గ్రామానికి సంబంధమేమిటని ప్రశ్నిస్తున్నారు. ముదిరాజ్ కులస్తులు చెరువులో చేపలు పట్టాలంటే గ్రామ అభివృద్ధి కోసం డబ్బులు ఇవ్వాలంటున్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి




**ప్రజాపక్షం/శంకరపట్నం:** మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ విగ్రహానికి శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన కోడూరు సమ్మయ్య వినతి పత్రం అందజేశారు. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శంక రపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కోడూరు సమ్మయ్య ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. ఇటీవల ఎంపిడిఓ ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ అయ్యిందని స్థలాన్ని పరిశీలిం చారు. కాగా మళ్లీ జాబితాలో నుంచి పేరు తొలగించడంతో సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కోడూరు సమ్మయ్య కలిసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాదని... నీ ఇష్టం ఉన్న చోట చెప్పుకోమని ఎమ్మెల్యే అనడంత దివ్యా ంగుడైన సమ్మయ్య అవమానానికి గురైనట్లు అందరి ముందు చెప్పుకున్నాడు. అంతటితో కాకుండా కేశపట్నం మెయిన్ రోడ్డు పక్కనున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనకు ఇల్లు మంజూరు చేయకుండా అవమానపరిచే విధంగా రాజ్యాంగ రిజర్వేషన్ మీదుగా మానకొండూర్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కవ్వంపల్లి సత్యానారాయణకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి సమ్మయ్య వేడుకున్నారు.

# దళితుడిపై దాడి హేయనీయం



**ప్రజాపక్షం/చిగురుమామిడి** : దళిత యువకుడిపై సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ విచక్షణ రహితంగా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ బోయిని వంశీకృష్ణ అన్నారు. సోమవారం చిగురు మామిడి మండల కేంద్రంలో మాట్లాడారు. సైదాపూర్ మండలంలో శనివారం చిరు వ్యాపారం చేసుకునే బత్తుల మహేందర్ అనే దళితు యువకుడిపై ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ అకారణంగా దాడి చేసి అంతటితో ఆగకుండా కులం పేరుతో దూషించిన ఘటనపై బోయిని వంశీకృష్ణ తీవ్రంగా ఖండించారు. పోలీస్ శాఖలో కొంతమంది ట్రైనింగ్ ఎస్సైలు భూవివాదంలో పాలు పంచుకుంటూ ,ఇసుక మాఫియాకు సహకరిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను దుర్వినియోగపరుస్తూ తన చేతుల్లోకి తీసుకుని ఇష్టమొచ్చిన రీతిగా వ్యవహరిస్తున్న సైదాపూర్ ట్రైనీ ఎస్సై పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

# పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ముస్తాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మండల సిపిఎం, సిఐటియు ఆద్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు పుచ్చపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విప్లవ వందనాలు తెలిపారు. ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి, గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పల్నాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చిగారి రమేష్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు సూచించారు. ఈ సంధర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం సహకార సంఘం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద విండో చైర్మన్ బద్దం గోపి, మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్‌కుమార్‌తో కలిసి బోరిగం రాజు రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. అదే విధంగా యామాపూర్ సహకార సంఘం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద విండో చైర్మన్ అంకతి రాజన్న మండల వ్యవసాయ అధికారితో కలిసి జీలుగా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఏఈవోలు వినోద్, సాగర్, రవళిక, సాయికృప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలా వెంకటరెడ్డి, రైతులు అబ్బడి రాజారెడ్డి, ఇటికాల లింగారెడ్డి, రాజశేఖర్, నవీన్, సీఈవోలు మంత్రి సతీష్, నేమూరీ మహేందర్, సిబ్బంది కుంట రాంప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ పోరాటాల ఫలితంగానే సమస్యలు పరిష్కారం

* సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సిపిఐ పోరాటాల ఫలితంగానే 30వ వార్డులో సమస్యలు పరిష్కారం అయ్యాయని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్‌లు అన్నారు. సోమవారం రోజున 30వ డివిజన్లో రెండో మహాసభలను ఘనంగా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్‌లో కార్పొరేటర్‌గా గెలిచి కార్పొరేషన్ మేయర్‌గా ఉన్న అనిల్‌కుమార్ డివిజన్‌లోని సమస్యలు పట్టించుకోకపోవడం వల్ల సిపిఐ ఆధ్వర్యంలో సమస్యలపై పలు పోరాటాలు నిర్వహించడం జరిగిందని సిపిఐ పోరాటాల ఫలితంగానే మినీ బ్రిడ్జి నిర్మాణం, అదేవిధంగా డివిజన్‌లో అన్ని వీధుల్లో రోడ్ల నిర్మాణం మున్సిపల్ అధికారులు చేపట్టడం జరిగిందని తెలిపారు. డివిజన్‌లో ఉన్న పెద్ద కాలువ వలన ప్రజలు మురుగువాసనతో పలు ఇబ్బందులను ఎదుర్కొంటూ రోగాల బారిన పడుతున్నారని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కాల్వ మరమ్మత్తులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు డివిజన్ ప్రజలకు అందేవిధంగా సిపిఐ కృషి చేస్తుందని తెలిపారు. డివిజన్‌లో ఉన్న ప్రజలు సిపిఐని ఆదరించాలని కోరారు. అలాగే సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని, వంద సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక త్యాగాలు చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లపెల్లి మల్లయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ మడికొండ ఓదేమ్మ, మార్కాపురి సూర్య, రేణుకుంట్ల ప్రీతం, ఏఐటియుసి నగర కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, నాయకులు అబ్దుల్ కరీం, ఆసల నవీన్, గంగారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గంగారపు చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా శిలా అజయ్, కోశాధికారిగా మహ్మద్ అబ్దుల్లాతోపాటు మొత్తం 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

మే 22 నుంచి మే 28 వరకు..

* అదనపు కలెక్టర్ డి.వేణు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి మే 28 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బంధీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 30 గంటల నుంచి సాయంత్రం 530 గంటల వరకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2,538 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు 1,692 మంది మొత్తం 4,230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమారా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్లు నిర్మించకనే రోడ్డు ప్రమాదాలు

* బసంత్‌నగర్ టోల్‌గేట్ నిర్వాహకులపై ఎమ్మెల్యే ఆగ్రహం



**ప్రజాపక్షం/పాలకుర్తి :** హైదరాబాద్ కరీంనగర్‌రామగుండం(హెచ్‌కెఆర్) రాజీవ్ రహదారిపై అత్యంత రద్దీ ప్రాంతమైన పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నియోజకవర్గం పరిధిలో సర్వీస్ రోడ్లు నిర్మించకపోవడం వల్లనే నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, దీనికి కారణమైన బసంత్‌నగర్ టోల్‌గేట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతామని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం బసంత్‌నగర్ టోల్ గేట్ వద్ద ఉద్యోగులతో ఎమ్మెల్యే మాట్లాడారు. గత పన్నెండుళ్లుగా పని చేస్తున్న టోల్‌గేట్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉద్యోగాల నుంచి స్థానికులను తొలగించి స్థానికేతరులను నియమించడం సరైందికాదన్నారు. టోల్ వసూళ్ల ద్వారా లాభాలు గడిస్తున్న హెచ్‌కెఆర్ సంస్థ రాజీవ్ రహదారి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం కనబరుస్తూ ప్రజల భద్రతను మరిచిందన్నారు. సర్వీసు రోడ్లు నిర్మించడంలేదని, గుంతలను పూడ్చడంలేదని, ఇతర సౌకర్యాలు కల్పించడంలేదన్నారు. ఇప్పటికైన రోడ్డు భద్రత లోపాలను సరిదిద్ది ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాలని లేదా ప్రజలతో కలిసి పోరాటం చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ హెచ్చరించారు.

# యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదు

(మొదటిపేజీ తరువాయి)

హిందువులపై, ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడి సంధర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలతో భారత సైనికులు పాకిస్తాన్‌లోని టెర్రరిస్టుల శిబిరాలను ధ్వంసం చేశారు. మోడీకి, సైన్యానికి సంఘీభావం తెలుపుతూ దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే కరీంనగర్‌లో నిర్వహించిన ర్యాలీకి భారీ ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ సామాన్య ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా ఆ దేశంలోకి వెళ్లి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన తీరు అమోఘమన్నారు. దాదాపు 100 మంది టెర్రరిస్టులను మట్టుబెట్టిన ఘనత సైనికులదేనన్నారు. కరోనా, ఆపరేషన్ సింధూర్ వంటి క్లిష్ట సమయాల్లో మన దేశానికి ఏది మంచిదో.. ఎప్పుడు ఏం చేయాలో ఆచరిస్తూ టాప్ 5 దేశాల సరసన భారత్‌ను నిలిపిన నేత మోడీ అన్నారు. మతం పేరు అడిగి ప్రజలను చంపడం దుర్మార్గమన్నారు. పెహల్గాం ఉగ్రదారి మానవత్వానికే మాయని మచ్చగా నిలిచిందన్నారు. పిల్లల ముందు తండ్రిని, బార్యల ముందు భర్తను, ప్యాంటు విప్పి కాల్చి చంపాలని ఏ మతం చెప్పింది? అని ప్రశ్నించారు. ఉగ్రవాదుల అరాచకాలకు అంతు లేకుండా పోతోందన్నారు. 2005, 2006లో ముంబై లోక్ ట్రైన్లలో బాంబుపేలుళ్లు, ముంబయి పేలుళ్లు, కోయంబత్తూరు, జామా మసీదు పేలుళ్లు, హైదరాబాద్‌లో గోకుల్ చాట్, లుంబినీ పార్కు,



దిల్‌సుఖ్ నగర్, మక్కా మసీదు పేలుళ్లు ఇంకా గుర్తుకొస్తున్నాయన్నారు. దేశంలో అల్లర్లు సృష్టించి అల్లకల్లోలం చేయాలని కుట్ర చేసిందని, అందుకే మోడీ నాయకత్వంలో 'యురి'లో మన సైనికులపై దాడి చేస్తే పిఓకె వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసామన్నారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా జైషే మహమ్మద్ హెడ్‌క్వార్టర్స్‌పై సర్జికల్ స్ట్రయిక్స్ ఏప్రిల్ 22న పెహల్గామ్‌లో ఉగ్రవాద ఘటనకు ప్రతికారమే ఆపరేషన్ సింధూర్.. 23 నిమిషాల్లోనే పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద శిబిరాల ధ్వంసం.. 100 దాకా ఉగ్రవాదుల హతం.. యుద్దానికి విరామమే తప్ప ముగిసినట్లు కాదు.. దేశానికి టెర్రరిస్టుల వల్ల ఎప్పుడు ముప్పు వాటిల్లినా వాళ్ల అంతు చూస్తాం.. అని తెలిపారు. నరేంద్ర మోడీ మంత్రివర్గంలో సభ్యుడిగా ఉంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగడం తన అదృష్టంగా భావిస్తున్నాన్నారు. ఆపరేషన్ సింధూర్ సంధర్భంగా కంట్రోల్ రూం బాధ్యతలు నిర్వర్తిస్తూ భారత సైనికుల ధైర్య సాహసాలను కళ్లారా చూసే అదృష్టం తనకు కలిగిందని, మన భారత సైనికులను చూసి గర్విస్తున్నానని పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే సిపిఐ పోరాటం

-మండల శాఖ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్, మంద సుదర్శన్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** సమస్యల పరిష్కారం కోసమే సిపిఐ పోరాటం చేస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్ హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టుల సంప్రదాయం ప్రకారంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి మహాసభలు జరుపుకుంటూ, పాలకవర్గాలు చేస్తున్న దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరిచే దిశగా భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించుకోవడానికి ఈ మహాసభలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనంగా ఇస్తామన్న హామిని ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఉపాధి హామీ చట్టంలో లక్షల మంది పని చేస్తున్నప్పటికి, ఆ చట్టాన్ని నీర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతందని, తక్షణమే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని కాంగ్రేస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా భవిష్యత్ పోరాటాలు నిర్వహించడానికి నూతన కమిటీ కూడా ఎన్నుకోవడం జరిగిందని మండల కన్వీనర్‌గా నమిలికొండా సత్యవ్వ, నరసవ్వ, మనమ్మ తదితరులను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో నరసవ్వ, రోజా, లక్ష్మి, జ్యోతి, కళావతి, బాలరాజు, రాజేందర్ లు ఉన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్‌లో వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి నార్మల్ డెలివరీ



**ప్రజాపక్షం/ వేములవాడటౌన్:** వేములవాడలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి 2వ సారి నార్మల్ డెలివరీ ద్వారా కుమారుడుకి జన్మనిచ్చింది. మొదటి సారిగా వేములవాడ సివిల్ హిస్పిటల్‌లో 2023వ సంవత్సరంలో కూతురికి నార్మల్ డెలివరీ ద్వారా జన్మ నిచ్చిందని, మళ్ళీ అదే హాస్పిటల్‌లో 2వసారి కుమారుడికి జన్మనిచ్చి మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సీనియర్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** చదువులో ప్రతిభ చూపిన రెడ్డి విద్యార్థులకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున వారి తల్లిందండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(రెపా) వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు మోతే దేవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి హాజరు అయ్యారు. భవిష్యత్తులో రెడ్డి సామాజిక విద్యార్థులకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలో ఆదివారం రాత్రి సమయంలో నిర్దేశించిన సమయానికి మించి హోటల్, షాపులు తెరిచి ఉంచడంతో షాపు హోటల్ యజమానులను సోమవారం న్యాయస్థానంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి ఇద్దరు దాబ యజమానులకు, ఇద్దరు టీ షాప్ యజమానులకు రాత్రిపూట నిర్దేశించిన సమయానికి మించి షాపులు తెరిచి ఉంచినందుకు గాను ముగ్గురికి రెండు రోజు జైలు శిక్ష ఒక టీ షాప్ యజమానికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. తాగి వాహనం నడిపిన ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పట్టణ సిఐ వెంకట్ నారాయణ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాత్రిపూట నిర్ధిష్టి సమయం తరువాత హోటళ్లు, దాబాలు ఏవైనా వాణిజ్య సంస్థల సముదాయాలు మూసివేయాలని, లేనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ వెంకట్ నారాయణ హెచ్చరించారు.

## సెలవు రోజుల్లో కూడా పల్లెలకు బస్సులు నడపండి

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు ప్రతిరోజు రావడం లేదని, ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం నుంచి ఆర్‌టిసి అధికారులు గ్రామాలకు వెళ్లే ఆర్డినరీ బస్సులను పాఠశాలలు, కళాశాలలు పని చేస్తున్న రోజుల్లో మాత్రమే ఆర్‌టిసిఅధికారులు ఆర్డినరి బస్సులు నడుపుతున్నారని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఉన్న రోజుల్లో మాత్రం ఆయా పల్లెలకుఆర్‌టిసి బస్సులను అధికారులు నడపడం లేదని దీంతో పల్లెలోని ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులనే ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పద్ధతులను పాటిస్తూ పాఠశాలలు, కళాశాలలు సెలవులు ఉన్న రోజులలో కూడా పగలు, రాత్రి పూట కూడా బస్సులను నడపవాల్సిందిగా సంబంధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతు సంక్షేమం కోసం ఆత్మకమిటీలు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**ఆత్మ కమిటీలు రైతు సంక్షేమం కోసం పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గల రైతు వేదికలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి,27 మంది డైరెక్టర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ రైతన్నలకు ఆధునిక పద్ధతుల గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆత్మ కమిటీపై ఉన్నదన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ,రైతు భరోసా,24 గంటల ఉచిత విద్యుత్,రైతు బీమా,రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,మద్దతు ధరపై రూ.500 బోనస్ వంటి పథకాలు రైతుల జీవితాలనుమెరుగుపరుస్తున్నాయని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ , కేంద్రమాజీమంత్రితదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పోరాటం



**ప్రజాపక్షం/మందమర్రి :**మందమర్రి మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మందమర్రి శివారులోని సర్వే నంబర్ 364లో ఎకరం 30 గుంటల భూమి అన్యాక్రాంతమైందని, అలాగే ఆదిల్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్ర చెరువు అభివృద్ధి కోసం రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని అధికారులు ఇప్పటివరకు స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. ఈ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు ఆయన చెప్పారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రాజేంద్రప్రసాద్ వెల్లడించారు.

## నిధుల దుర్వినియోగంపై చర్య

### అమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సయ్యద్ హైదర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో కొందరు అధికారులు తమ స్వంత,కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్న వాహనాలను హైర్ చేస్తూ,వాటికి ప్రతినెలా రూ.33,000/ చొప్పున ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని నిర్మల్ జిల్లా కలేక్టరుకు అమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సయ్యద్ హైదర్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుదం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ ప్రకారం,ప్రభుత్వ అవసరాల కోసం హైర్ చేసుకునే వాహభనాలు గవర్నమెంట్ హైరింగ్ ట్యాక్సీ స్కీమ్ ద్వారా ఉండాలి.కొందరు అధికారులు తమ వ్యక్తిగత ప్రయోజనాల చేస్తూ,ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు.ఇది ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడమే కాకుండా,అవినీతికి కూడా తావిస్తోంది.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని,సవినయంగా మేము మిమ్మల్ని కోరుతున్నాము.సంబంధిత అధికారుల వాహనాల వివరాలు,వారు పొందుతున్న నెలవారీ మొత్తాలు,వాడుతున్న వాహనాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అనే విషయాలపై పరిశీలించడానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము,విచారణ అనంతరం,నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై తగిన చట్టపరమైన క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కాగజ్‌నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ కార్యదర్శికి సూచించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల జీడిచేను నివాసిత ప్రాంతాలలోని డ్రైనేజీ వ్యవస్థను సోమవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో నిల్వ ఉన్న డ్రైనేజీ మురుగు నీరు శుభ్ర పర్చాలని దేశించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వర్షానికి రోడ్లపై నీరు నిలువ కుండా నాలాలు పూడిక తీయడమే కాకుండా నీరు వెళ్లే మార్గాలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైనేజీ నీరు పంట పొలాల్లో వెళ్లకుండా ఇంకుడు గుంతల నిర్మాణం త్వరలో చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున మురికి నీరు, వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలన్నారు. మురుగు నీరు లేకుండా చేయడం వల్ల దోమల సమస్య రాదని, ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. డ్రైనేజీలలో చెత్తాచెదారం, కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు వేయకుండా చూడాలని సూచించారు. ఎంపిడిఓ వెంట కార్యదర్శి మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో పుట్ పెట్రోలింగ్ నిర్వహణ




**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీనివాస్ సూచనలతో సోమవారం బోధన్ పట్టణాల్లోని సరస్వతి నగర్‌లో పట్టణ సిఐ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో పుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ నారాయణ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువ కావాలన్న ఆలోచనతో పుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి మత్తు పదార్థాలు వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. పట్టణంలో ఆకతాయిల ఆగడాలు ఎక్కువగా ఎక్కడ ఉన్నాయో గుర్తించి, అలాంటి ప్రదేశాలలో సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్‌గా జ్యోత్స్న బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం / తాండూర్:**తాండూర్ మండలం నూతన తహశీల్దార్‌గా యు. జ్యోత్స్న సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు రెవెన్యూకు సంబంధించి ఏమైనా భూ సమస్యలు లేదా ఇతర సమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో తనను నేరుగా కానీ లేదా చరవాణి ద్వారా కానీ సంప్రదించవచ్చని, తాను మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె అన్నారు. జ్యోత్స్న బెల్లంపల్లి మండలం నుంచి బదిలీపై రాగా, తాండూర్ మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ఇమ్రాన్ ఖాన్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## ఓరియంట్ సిమెంట్ ఎన్నికల్లో చక్రం గుర్తుకే ఓటు




**సిటీ న్యూస్/కాసిపేట:**రాబోయే ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికల్లో ఓరియంట్ సిమెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్ చక్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని యూనియన్ అధ్యక్షుడు రాములు నాయక్ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం సిమెంట్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని, దుష్ప్రచారాలు నమ్మవద్దని, ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ కార్మికులు ఏకం కావాలని, చక్రం గుర్తుకు ఓటు వేసి తమ యూనియన్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సార రాజయ్య, పెద్దల తిరుపతి, రోడ్డ శేఖర్, గుండా రాజమౌళి, సామ సనత్ రెడ్డి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## 22న పెద్ద హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**ఆసిఫాబాద్ శివారులోని కేస్లాపూర్ వీరాంజేయస్వామి ఆలయంలో పెద్ద హనుమాన్ జయింతి ఉత్సవాలను ఈనెల 22న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు శిరీశ్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్ర తమళ తమలపత్రార్చన, అష్టోత్తర శతనామ ప్ర త్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మహా ప్ర సాద వితరణ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వా మివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కో రా రు.

## తిరంగా యాత్రకోసం పిలుపునిచ్చిన కుల సంఘాల నాయకులు..

**ప్రజాపక్షం/బైంసా:**ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసి భారత సైన్యం పాకిస్తాన్ ను చెమటలు పట్టించిన సందర్భంగా భారత సైన్యానికి సంఘీభావంగా నేడు ఉదయం 10 గంటలకు బైంసాల్లో చేపట్టే తిరంగా యాత్రను జయప్రదం చేయాలని కుల సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు.పట్టణంలోని వెంకటేశ్వర టెంపుల్ నుండి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు యాత్ర ఉంటుందన్నారు.యాత్ర ముగిసే వరకు వ్యాపార సంఘాల నాయకులు తమ దుకాణాలు బంద్ చేసి ర్యాలీలో పాల్గొనాలన్నారు.పిల్లలు పెద్దలు,యువకులు మహిళలు,రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు,ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

## బుద్ధుడి విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలి..

**ప్రజాపక్షం/ముధోల్ :**మండలంలోని బోరేగాం గ్రామంలో ఇటీవలే బుద్ధ పూర్ణిమ రోజు గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్టించిన రోజే తీసివేయడం తమకు కలిసిందని రోజే తీసివేయడం తమకు కలిసిందని దళిత సంఘాల నాయకులు,సమతా సైనిక్ దళ్,వివిధ సంఘాల కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.చట్టాన్ని గౌరవిస్తూ పోలీసుల నిబంధనలు ఉల్లంఘించకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతూ సోమవారం తాసిల్దార్ శ్రీకాంత్ కి తొలగించిన బుద్ధుని విగ్రహాన్ని పున ప్రతిష్టించాలని వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇతర వర్గాల వారు వారి దేవుని విగ్రహాన్ని ప్రతిష్టించినప్పుడు బుద్ధుని విగ్రహం ప్రతిష్టించడంలో తప్పెలా అవుతుందని ప్రశ్నించారు.బుద్ధ పూర్ణిమ రోజు దళితులపై,అదేవిధంగా మహిళలని చూడకుండా కొందరు దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.అరెస్టు చేసిన దళితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విగ్రహాన్ని మరో వారంరోజుల్లో పున ప్రతిష్టించాలని కోరారు.లేనియెడల నిరాహార దీక్షతో ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన దళిత సంఘాల నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో మహిళా కాంగ్రెస్‌ని బలోపేతం చేస్తాం

జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**మహిళా కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి అహర్నింశలు కృషి చేస్తానని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని అన్నారు.జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు అలకలాంబ,రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావ్ ఆదేశాల మేరకు సోమవారం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు.కె,.శ్రీహరి రావ్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్,ముధోల్,నిర్మల్ నియోజకవర్గలలోని 396 గ్రాపంచాయతీలలో 900026 బూత్ లలో కమిటీలు వేయడం జరుగుతుందని,జిల్లాలోని మారుముల గ్రామల్లో సైతం కమిటీలు వేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు.నిర్మల్,కడెం,ఖానాపూర్ తదితర మండలాల్లో బూత్ కమిటీలు పూర్తి చేస్తామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ను నిర్మాణం చేస్తామన్నారు.మ హిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ,కార్యదర్శి మౌనిక, జిల్లా నాయకులు ,తదితరులు పాల్గొన్నారు .

## విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న జాన్సన్ నాయక్

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :**నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రారంభోత్సవం,రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు,గ్రామ పెద్దలు జాన్స న్ నాయక్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో ఘనంగా సత్కరించారు.గ్రామస్థులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్:**జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి విద్యాశాఖ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ, రోడ్డు రవాణా సంస్థ అధికారులతో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 22వ నుండి 29వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్ జనరల్ పరీక్షకు 2057 మంది, ఒకేషనల్ పరీక్షకు 235 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల కొరకు జిల్లాలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రశ్న, జవాబు పత్రాల తరలింపులో జాగ్రత్త వహించాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుగుణంగా విద్యార్థుల కొరకు బస్సులు నడిపించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా ఫలితాలలో విద్య సంవత్సరంలో బిపిసి గ్రూపులో 990 మార్కులు సాధించిన తిర్యాణి ప్రభుత్వ కళాశాల విద్యార్థిని గున్నాల పూజిత, సిఇసి. 947 మార్కులు సాధించిన కాగజ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎ. ప్రేమల లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కళ్యాణి, జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**2024–25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల మేరకు పకడ్బంధీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ అన్నారు. మే 22 నుండి ప్రారంభం కానున్న పరీక్షల నిర్వహణ కోసం సోమవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ అధికారుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి పరీక్షా కేంద్రంలోసిసికెమెరాల నిఘాలోనే పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ అధికారులు ఖచ్చితంగా నియమ నిబంధనలను పాటిస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధం కావలన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన సిబ్బంది ఉద్యోగులపై ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కాపీయింగ్ జరగకుండా పరీక్ష ప్రారంభంకు ముందు గానే విద్యార్థులను తనిఖీ చేసి పంపాలన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు , బాలుర ఖిల్లా కళాశాల ప్రిన్సిపాల్ కాలిక్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు ముందు పరీక్షలు జరుగుతున్నప్పుడు పరీక్ష పూర్తయిన తర్వాత చేపట్టాల్సిన చర్యలను క్షుణ్ణంగా వివరించారు. సమావేశంలో 36 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టమెంటల్ అధికారులు, కస్టోడియట్ అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే న్యాయం.. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల లక్ష్యం



**ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్:**ప్రజల వద్దకే న్యా యం అందించటమే కమ్యూనిటి మీడియేషన్ సెంటర్ల లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భరతలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్త ఆధ్వర్యంలో పెన్షన్స్ భవన్‌లో స్నేహ సొసైటీలో కమ్యూనిటి మీడియేషన్ సెంటర్లను జిల్లా డిఎల్ఎస్ఏ సెక్రెటరీ ఉదయ్ భాస్కర్‌తో కలిసి ప్రారంభోత్సవం చే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటి మీ డి యా సెంటర్లు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు స త్వర న్యాయాన్ని అందించుటకు, ప్రజల మనోభావాల ను గుర్తెరిగి న్యాయాన్ని అందించే వేదికలు అని అన్నా రు. ప్రజల వద్దకే పాలన అన్నట్లుగా ప్రజల వద్దకే న్యా య స్థానాలు అన్నట్లుగా మీడియేషన్ సెంటర్లు పనిచేస్తాయన్నారు. వీటివల్ల సమయం ఆదా, ధన వ్యయం తగ్గుతుందన్నారు. పెన్షన్ల భవనం ప్రారంభిస్తు పెన్షనర్లు వృద్ధులు కాదని అనుభవజ్ఞులని అన్నారు. వీరి అనుభవాలను కమ్యూనిటి సెంటర్ల ద్వారా ప్రజలకు ఎంతో లాభం చేకూరుస్తుందన్నారు. అంతేకాకుండా పెన్షనర్లు తమ సమస్యలను ఈ వేదిక ద్వారా త్వరితగతిన తీర్చుకోవచ్చని అన్నారు. ఎప్పుడైనా కమ్యూనిటి మీడియా సంస్తల ద్వారా కాని పనులను జిల్లా న్యాయ సేవ అధికార సంస్త ద్వారా వాటిని పరిష్కరించబడతాయని హామీ ఇచ్చారు. అనంతరం స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో వికలాంగులు, సెక్స్ వర్కర్ల కొరకు పని చేస్తున్న స్నేహ సొసైటీ ద్వారా కమిటి మెడిసిన్ సెంటర్లో వలన వికలాంగులకు, సెక్స్ వర్కర్లకు వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవటానికి ఓ చక్కని వేదికలు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు డిఎల్ఎస్ఎఐ శైలజ, రాజేందర్ రెడ్డి, జిల్లా పెన్షన్స్ అధ్యక్షులు కె.రామ్మోహన్ రావుపెన్షనర్స్, స్నేహ సొసై టీ లో వీరితోపాటు స్నేహ సొసైటీ అధ్యక్షులు, వికలాంగులు, సెక్స్ వర్కర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌లను వెంటనే అందజేయాలి..




**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:**నర్సాపూర్ మండల కేంద్ర ంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి, గ్రామంలో నిష్పక్షపాత సర్వే నిర్వహించి అర్హులైన పేదలకు అందజేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే.రాజు డిమాండ్ చేశారు.సోమవారం నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఇంటి కలలు సహకారం చేయడానికి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కాకుండా మిగిలి ఉన్నాయి.అవి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా,పట్టించుకునే నాథుడు కరువయ్యారు.మరో వైపు అనేకమంది పేదలు కిరాయి ఇండ్లలోఉంటూ కూలీ చేస్తూ,ఇరుకు గదుల్లో నివసిస్తూ వేలాది రూపాయలు కిరాయి చెల్లిస్తున్నారు.ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే గ్రామంలో నిష్పక్షపాత సర్వే నిర్వహించి అర్హులైన పేదలకు అందజేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నిరవధిక ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోనర్సాపూర్‌వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

**ప్రజాపక్షం /నందిపేట్ :**నందిపేట్ మండలంలో సోమవారం కొండూరు, కంఠం, బజార్ కొత్తూరు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకులు భూమి పూజ నిర్వహించారు. నిజమైన లబ్దిదారులకు ఇళ్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి నాయకులు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు పత్రాలు అందజేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ఇందిరమ్మ లబ్ధిదారులకు బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు పత్రాలను అందజేశామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వామి, పట్టణ అధ్యక్షులు నర్సయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లు ఇచ్చి ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరావు, నాగేంద్రబాబు, మహేష్, షాదుల్లా, సురేష్, సతీష్, కిరణ్, శ్రీనివాస్, దినేష్, ప్రేమ్, విశాల్, సాయిబాబా, నవీద్, రాజన్న, మహేష్, శ్యామ్‌రాజ్, మున్సిల్ కమీషనర్, మేనేజర్,ఎఇ, వార్డు ఆఫీసర్ పాల్గొన్నారు.

## తిరంగా యాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉంది

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**తిరంగా యాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. దేశ భద్రతకు అంకితమైన మన భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావటంతో గర్వంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే అన్నారు. మోడీ శక్తివంతమైన నాయకత్వంలో భారత తమ ప్రజల రక్షణ కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ విజయానికి కారకులైన ప్రతి జవాన్‌కు వారి కుటుంబాలకు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ యాత్రకు ఇంతటి స్పందన రావటం గొప్ప విజయమన్నారు.కార్యక్రమంలో నాయకులు సంతోష్, రాజన్న, శ్రీనివాస్, కిషన్ పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి శోభయాత్ర..

**ప్రజాపక్షం/ముధోల్:**మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి శోభయాత్రను గ్రామస్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ప్రతిఏటా ఆనవాయితీగా ఎడ్ల బండ్ల పై ప్రత్యేకంగా అలంకరించి వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రధాన వీధుల గుండా శోభయాత్రను చేపట్టారు.ఈ సందర్భంగా భజన దిండులచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర పై పాటలను పాడుతూ భజనలను చేశారు.ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పుష్కలంగా పండాలని కోరుకున్నారు.అనంతరం కోలీ గల్లి హనుమాన్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వయోవృద్ధులకు న్యాయం జరగాలంటే చట్టాలపై అవగాహన తప్పనిసరి...

సీనియర్ సిటిజన్ ఫెడరేషన్ స్టేట్ సెక్రెటరీ విశ్వనాథం




**ప్రజాపక్షం/ఎడపల్లి:** కుటుంబం పరంగా ఎదురవుతున్న సమస్యలపై న్యాయం జరగాలంటే వయోవృద్ధులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బిడ్డల నిరాధారణకు గురవుతున్న వారి కోసం కేంద్రం 2007లో తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం తెచ్చిందని వయోవృద్ధుల సంరక్షణ, పోషణ విస్మరించే సంతానానికి శిక్షలు తప్పవని సీనియర్ సిటిజన్ ఫెడరేషన్ స్టేట్ సెక్రెటరీ విశ్వనాథం, హెల్ప్ ఏజ్ ఇండియా తెలంగాణ కో ఆర్డినేటర్ శ్యామ్, సీనియర్ సిటివిజన్ ఫోరం బోధన్ డివిజన్ అధ్యక్షులు మురహరి లు అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ సిటిజన్ బోధన్ డివిజన్, ఎడపల్లి స్థానిక ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఎడపల్లి, రెంజల్ మండలాల 60ఏండ్లు నిండిన వయోవృద్ధుల సంరక్షణ కోసం ఎన్ని చట్టాలు వచ్చిన వాటిన సరైన రీతిలో ఉపయోగించుకోకపోవడం వల్ల చాలా మంది బాధపడుతున్నారన్నారు. నిరాక్షరాస్యులకు చట్టాలు తెలియక అక్షరాస్యులకు అవగాహన లేక వారి హక్కుల్ని కోల్పోతున్నారన్నారు. మహిళలు, పిల్లలు, పెద్దలకు వారి యొక్క హక్కులు, ప్రయోజనాలు తెలిపేందుకు సుప్రీం కోర్టు, హైకోర్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవం పేరుతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుందన్నారు. ఆస్తులను పిల్లలకు పంపకాలు చేసిన తరువాత తల్లిదండ్రులను వారి పిల్లలు చూడనట్లైతే ఆర్డీఓ కోర్టు ద్వారా వాటిని రద్దు చేయించి తిరిగి తమ ఆస్తులను పొందవచ్చన్నారు. వయోవృద్ధులు తమ పేరుపై ఉన్న ఆస్తులను తాము బతికున్నంత కాలం తమ పేరుపైనే ఉంచుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007లోని అంశాలను పరిచయం చేశారు. అలాగే ఫోరం అవసరం గురించి తెలిపారు. అంతేగాకుండా సైబర్ నేరాలు, మోసాల పట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఎడపల్లి మండలంలో ఫోరం ఏర్పాటుకు స్థానిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజలింగం, సోసైటీ అధ్యక్షుడు పోల మల్కారెడ్డిలు సంసిద్ధత తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పండరినాథ్ రావు, శంకర్ గౌడ్, కామప్ప, కల శంకర్, బి.నరసింహ రాజు, వి.సత్యనారాయణ స్వామి, కె.గంగారాం, మస్తాన్, సి.గంగారెడ్డి, సుదర్శన్, చిలుక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కామ్రేడ్ సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో అమరజీవి కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపిఎం ఏర్పాటులో కీలక నేత , సిపిఎం మొట్టమొదటి అఖిల భారత కార్యదర్శి, భారత పార్లమెంట్లో మొట్టమొదటి ప్రతిపక్ష నేత అని కొనియాడారు. ఆయన శ్రమ దోపిడి, కుల వివక్షతపై చిన్ననాటి నుండే, తన ఇంటి నుండే పోరాటం కొనసాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె.రాజేందర్, గోడిసెల కార్తీక్, గెడెం టికానంద్, నాయకులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో దుర్మరణం పాలైన ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బి.మహేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, 327ఐ ఎన్‌టియుసి యూనియన్ నాయకులు సోమవారం ఎడపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ స భ్యులను పరామర్శించారు. మహేందర్ మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, ఈ దుఃఖ సమయంలో వారికి మనోధైర్యాన్ని ప్ర సాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. తమ 327ఐఎన్‌టియుసి యూనియన్ తరపున మహేందర్ కుటుంబానికి ఏ విధమైన సహాయం కావాలన్నా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషాద సమయంలో తామంతా వారికి అ ండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూదరి గంగాధర్, జిల్లా ప్రెసిడెంట్ కె.వేణుగోపాల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూదరి గంగాధర్, జిల్లా ప్రెసిడెంట్ కె.వేణుగోపాల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీరా, నాయకులు గంగాధర్, జనార్ధన్, పవన్, గణేష్, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య గొంతు కోసిన భర్త



**ప్రజాపక్షం/ఆర్మూర్:** ఆర్మూర్ పట్టణంలోని పెద్దబజార్ లో అంజలి (35) భర్త దారుణంగా గొంతుకోసి హత్య చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి... రెంజల్ మండలం సాఠాపూర్ గ్రామానికి చెందిన ముద్దంగుల ముద్దల అంజలి 20 రోజుల క్రితం ఆర్మూర్‌కు వచ్చి ఓ అద్దె ఇంట్లోనివాసం ఉంటున్నది.భర్త గంగారెడ్డి, గత రెండు వారాల క్రి తం దుబాయ్ నుంచి వచ్చాడు. వచ్చినప్పటి నుండి గొడవలు అవుతుండడంతో భర్త వేరే మహిళతో అక్రమ సం బంధం పెట్టుకున్నాడు.ఆదివారం ఫోన్‌చేసి బోధన్ కోర్టుకు రావాలని సూచించాడు. దీంతో అంజలితోపాటు ఇద్దరు కూతుళ్ళు , బోధన్ కోర్టుకు వచ్చి భోంచేశారు . ఇంతలోనే వచ్చి కత్తితో భార్యను గొంతుకోసి పారిపోతుండగా స్థానికు లు పట్టుకున్నారు. తన తండ్రి వేరే మ హిళతో ఫేస్‌బుక్‌లో పరిచయం అయిందని అప్పటినుండి గొడవలు చేస్తున్నాడని కూతుర్లు తెలిపారు. హత్య చేసిన స ంఘటన స్థలాన్ని జిల్లా పోలీసు కమిషనర్ , ఎసిబి , ఎస్‌హెచ్‌ఓ పరిశీలించారు. గంగారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

# దళితుల పైన అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి...



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఈనెల 12న వైశాఖ బుద్ధ పూర్ణిమ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని ముధోల్ మండలంలో గల రాళ్ల బోరిగాం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం,భారతీయ బౌద్ధ మహాసభ,రమాబాయి మహిళా సంఘం మాల మహానాడుల ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి మూర్తి మానవతావాది మానవులందరికీ శాంతి మార్గాన్ని చూపెట్టిన మార్గదర్శకుడు గౌతమ బుద్ధుడు విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ యొక్క విగ్రహాన్ని గ్రామంలోని సర్వే నెంబరు 249లో గల 26 ఎకరాల ప్రభుత్వ భూమిలో 1 ఎకరం ప్రభుత్వ భూమిలో మాత్రమే భూమిలో 1 ఎకరం ప్రభుత్వ భూమిలో మాత్రమే విగ్రహాన్ని ప్రతిష్టించుకొని జ్యోతి ప్రజ్వలన చేసి పంచశీల నీలి జెండాలను ఎగురవేసి పంచశీల ప్రార్థన గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని నిర్వహించుకొని అనంతరము భోజనాలు చేస్తున్న సమయంలో ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అమృత భర్త ఎర్రం మురళి కల్లెడ సాయ రెడ్డి ఓని హనుమాన్లు కలిసి దళిత వర్గానికి చెందిన మాల కులస్తులపై అంబేద్కర్ యువజన సంఘం,భారతీయబౌద్ధమహాసభ,రమాబాయి మహిళా సంఘం నాయకులు కార్యకర్తలు మహిళలపై కర్రలతో రాళ్లతో కొట్టడం జరిగింది.అనేక రకాలైన బూతు మాటలతో తిట్టడం జరిగింది.ఈ సంఘటన విషయంలో మహిళలకు తీవ్రమైన గాయాలైనవి ఇప్పటికీ వారు బైంసా ఆసుపత్రిలో నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు.ఆ సంఘటన జరిగిన రోజు మాల మహానాడు నాయకుడు విట్టల్ కాంబ్లే,మాజీ సర్పంచ్ లక్ష్మ ణ్ లను అరెస్టు చేసి రిమాండ్ చేసి నిర్మల్ జిల్లా కేంద్రంలోని సబ్ జైలుకు పంపడం జరిగింది.రాళ్ల బోరిగం గ్రామంలో ఇప్పటికీ మహిళలు యువకులు అమాయక ప్రజలు భయాందోళన కు గురి అవుతున్నారు.ఈ సంఘటనల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి బాధితులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సమావేశమున జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ గత సంవత్సర క్రితము ఇదే భూమిలో 4 ఎకరాలలో హనుమాన్ విగ్రహాన్ని ప్రితిష్టించారు.అప్పుడు ఎందుకు తొలగించలేరు.ఇప్పుడు ప్రతిష్టించిన గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఎందుకు తొలగించారు.ప్రజలందరికీ సమాధానం చెప్పాలని అన్నారు.తొలగించిన బుద్ధ విగ్రహాన్ని ఈనెల 30 వరకు పునప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు.ఈ సంఘటనలో దళితులపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే వారిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.లేనియెడల దళిత బహుజన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామీ,ఎలుగు గంగాధర్,కిరణ్,భూమేష్,ఆకుల రమేష్,భీమ్ ఆర్మీ నాయకులు జంగ్మే సాహెబ్ రావ్ రాళ్ల బోరిగం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లాలోని కాగజ్ నగర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సిఇసి పూర్తి చేసి 947 మార్కులతో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని ప్రేమలను డిఐఇఒ కళ్యాణి తో కలిసి సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ప్రైవేట్ కళాశాలలతో పోటీపడి విద్యార్థిని ఉత్తమ ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. సిబ్బంది కూడా ప్రభుత్వ కళాశాలలో బలోపేతానికి నిరంతరం కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలో కల్పిస్తున్న వసతులను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల జరిగిన నియామకాలతో ప్రభుత్వ కళాశాలలో కూడా పూర్తిస్థాయిలో సిబ్బంది రెగ్యులర్ వాళ్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని సిబ్బంది విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మందమర్రి:** స్థానిక సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను బుధవారం సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాసరావు, స్థానిక జిఎం జి. దేవేందర్‌తో కలిసి ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల లోగో ఆవిష్కరణతో పాటు కార్యక్రమం తేదీ వివరాలు విడుదల చేయనున్నారు. 1975లో స్థాపించబడిన ఈ పాఠశాల 2025వ సంవత్సరానికి 50 ఏళ్లు పూర్తి చేసుకుంటోంది. ఈ విద్యా సంస్థ నుండి వేలాది మంది విద్యను పూర్తి చేసుకుని ప్రభుత్వ, సింగరేణి, ప్రైవేట్ రంగాలలో అత్యున్నత స్థానాల్లో సమాజానికి సేవలందిస్తున్నారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక జిఎం జి. దేవేందర్, ఎజిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్, పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం, పాఠశాల అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు పాల్గొననున్నారు.

## కాసిపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మంత్రి సమీక్ష



**ప్రజాపక్షం/ కాసిపేట :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి అధికారులు పాల్గొన్నారు. కాసిపేట మండలం బుగ్గగూడలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బేస్‌మెంట్ స్థాయి వరకు ఒక్కో ఇంటికి లక్ష రూపాయల నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్, కార్యదర్శి సురేష్, సీనియర్ సహాయకులు లక్ష్మీ నారాయణ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## ప్రభుత్వ సొంత భవనాల మార్కింగ్ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలన్నారు. మంజూరైన వారిలో అనర్హులుంటే వారిని తొలగించి ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్ల భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ల లాగిన్లలో 329 భూభారతి ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. అంగన్‌వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంకు లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

### ప్రజావాణికి పోటెత్తిన దరఖాస్తులు ..

జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. గత కొంతకాలంగా ప్రజావాణికి వచ్చే బాధితుల సంఖ్య ప్రతి వారానికి పెరుగుతుండడం విశేషం. ఈ క్రమంలో సోమవారం ప్రజావాణికి 319 బాధితులు తమ వినతులను జిల్లా అధికారులకు అందజేశారు. ప్రజావాణిలో వచ్చే ధరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్, డిఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పవన్ కుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని ధరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 319 ధరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

# గాయత్రి బ్యాంకు నూతన శాఖ ప్రారంభం



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన శాఖను స్థానిక ఎంఎల్‌ఎ మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు వంశీకి చెందిన మహాలక్ష్మి టింబర్ షాపుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మాజీ సభ్యులు రామ్మోహన్ రావు, మాజీ ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, మిట్టపెల్లి సుదర్శన్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బ్యాంక్ చైర్మన్ వనమాల శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టులో నేటి నుండి ఆర్జిత సేవలు రద్దు

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 20 నుండి 22 వరకు మూడు రోజుల పాటు జరిగే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా మూడురోజుల అన్ని రకాల ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లుఆలయఇఒఒక ప్రకటనలోతెలిపారు. తిరిగి24నుండి సేవలు పునరుద్ధరించనున్నట్లుఆయన పేర్కొన్నారు

# ధాన్యంలో భారీగా కోతలు

(మొదటిపేజీ తరువాయి)



5 నుండి 10 బస్తాల ధాన్యం అంటే అదనంగా దాదాపుగా 2 క్వింటాళ్ల ధాన్యం కోత విధించారని రైతులు తెలిపారు. తరుగు పేరిట కోత విధించిన ధాన్యం బస్తాలు ఏ రైతు పేరు మీద కోత విధించాలి అని తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకు ఈ మిల్లుకు దాదాపుగా 100 లారీల ధాన్యం వస్తే అందులో 200 క్వింటాళ్ల వరకు ధాన్యం కోత విధించారని రైతులు వాపోతున్నారు. ఈ లెక్కన ఒక్క క్వింటాకు 2320 రూపాయల చొప్పున దాదాపుగా 5 లక్షల రూపాయలు అప్పనంగా తరుగు పేరుతో మిల్లు యాజమాన్యం దోచుకు తింటుంది. ఇదేంటని ప్రశ్నించిన రైతులను పంట పండించిన మీరే దొంగలు అంటూ దూషించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఈ ఒక్క మిల్లుకే పరిమితం కాలేదు, మండలంలో ఉన్న మరికొన్ని మిల్లుల్లో కూడా పరిస్థితి ఇలాగే ఉందని రైతులు అంటున్నారు. ఇప్పటికే తాలు, తరుగు పేరిట రెండున్నర కిలోల ధాన్యం అదనంగా తూకం వేస్తున్నారని, అయిన కూడా తూకం వేసిన తర్వాత కూడా తరుగు రావడం ఏంటని, దీనిపై అధికారులు స్పందించి మిల్లుపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. గతంలో ట్రక్ షీట్ పైన మార్పులు చేసిన మిల్లు యాజమాన్యాలు ప్రస్తుతం దొరికితే ఇబ్బంది అవుతుందని ట్రక్ షీట్ కింద తమకు నచ్చినంతా కోత విధిస్తూ మార్పులు చేసిన ట్రక్ షీట్ లను సెంటర్ నిర్వాహకులకు అందిస్తున్నారు. ఇంత జరిగిన అధికారులు ఏం చేస్తున్నారంటే, కనీసం కొనుగోలు కేంద్రాలను కూడా సందర్శించట్లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి మిల్లులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఇసుక అక్రమ రవాణాదారుల బైండోవర్

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ఇసుక అక్రమ రవాణా చేసి కేసులు నమోదైన చేగుర్తి, దుర్శేడ్ గ్రామాలకు చెందిన నలుగురిని కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్ ముందు హాజరుపరిచినట్లు కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేశామని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వివిధ వాహనాలకు చెందిన యజమానులు, డ్రైవర్లను బైండోవర్ చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని చెప్పారు. అక్రమ రవాణా, చట్టపరమైన చర్యలు అంశంపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుంచి ఇళ్లు, ఇతరత్రా నిర్మాణాలకు ఇసుకను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహన ప్రాంతాల నుంచి అక్రమంగా తరలించబడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి కేసులు నమోదైనట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబసభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.

# రాయితీపై జీలుగా విత్తనాలు పంపిణీ



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో సోమవారం మండలంలోని అవసరమున్న రైతులందరికి వర్షకాల పంటకు సంబంధించిన పచ్చి రొట్టె విత్తనాలు జీలుగా పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారి చంద్రదీపక్ తెలిపారు. సోమవారం స్థానిక రైతు వేదికలో జీలుగా విత్తనాలు అవసరమున్న రైతులు తమ పట్ట దారు పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ కాపీలను తమకు చూపించి అనుమతి తీసుకొని మండలంలోని ప్యాక్స్ కేంద్రం రెండు డిసిఎంస్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలతో పాటు తక్కళ్లపెల్లి పోతారం నూకపెల్లి సహకార కేంద్రాల్లో భూమి విస్తీర్ణం బట్టి ఒక్కోరైతుకు రెండు లేదా మూడు బస్తాలను పంపిణీ చేసినట్లు ఏఈవో చంద్రదీపక్ తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** వీర్నపల్లి మండలం కంచర్ల పంచాయితీ కార్యదర్శి ముక్తార్ అహ్మద్‌ను విధలనుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్యులను జారీ చేశారు. వివరాల్లోకి వెళితే కంచర్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా పారిశుద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తు, విధుల పట్ల అలసత్వం వహించి, డెంగ్యూ వ్యాధి విజృంభించడానికి కారకులయ్యారు, దీంతో ఉన్నత అధికారులు సోమవారం రోజు సస్పెండ్ చేసినట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు.

# త్వరితగతిన ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

చెందిన కామెర లక్ష్మి , మేస్త్రి కీర్తిమాల తమకు సొంత ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకంను వర్తింప చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన తిప్పని సాయితేజ తనకు గల భూమి ఆక్రమణకు గురవుతుందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం రైల్వేస్టేషన్ రడగంబాలబస్తీకి చెందిన యాదారి కవిత తమ వార్డులో అంగన్వాడీ కేంద్రం దూరంగా ఉండడంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి మేఘన జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా తన భూమి కోల్పోతున్నానని, బాధితుల జాబితాలో తన వివరాలు లేవని, నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో మందమర్రి మండల శివారులోని ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి స్వాధీన పరుచుకుని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రజాపక్షం/శంకరపట్నంఃఅర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం 60 మంది లబ్దిదారులకు రూ.15.49 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. తొలి దఫా జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దని, మరో విడతలో తప్పకుండా వారికి చోటు కల్పిస్తామన్నారు. ఈ విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. అధికారులు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని, అనర్హులను లబ్దిదారును ఎంపిక చేసి అభాసుపాలు కావద్దని అధికారులకు సూచించారు.